

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 12 డిసెంబర్ 2025 పేజీలు 8


- అధికారులు, మిల్లర్లకు మధ్యవర్తిత్వం
- నాణ్యత లేని బియ్యం "పాస్"చేస్తున్నట్లు ఆరోపణలు
- సీఎంఆర్‌లో ప్రతి సీజన్ లో భారీగా గోల్ మాల్
- పర్యవేక్షించని జిల్లా పౌరసరఫరాల అధికారులు



# గుమస్తాలే.. కీలకం..?

**సూర్య, వనపర్తి ప్రతినిధి:** జిల్లాలో సీఎంఆర్ (కస్టం మిల్లింగ్ రైస్)లో ఏటా సీజన్‌లో రూ. కోట్ల దందా సాగుతోంది. గత కొన్నేళ్లుగా సీఎంఆర్ టెక్నీకల్ గా "పాస్ " చేయించడంలో గుమస్తాలు కీలకంగా మారారు. రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులకు మధ్య వర్తిత్వం వహిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. మీకింతా, మాకింత అన్నట్లుగా వ్యవహారం సాగుతోంది.మిల్లర్లు ఇచ్చే బియ్యాన్ని గోదాంలో దించుకోవాలంటే పరిశీలన చేయాలి. బియ్యం నాణ్యత లేనివి కూడా పాస్ చేయించుకోవాలంటే ఒక్క ఏసీకే కు రేటు మాట్లాడుకొని పాస్ చేస్తున్నట్లు తెలుస్తోంది.బియ్యం నాణ్యతను బట్టి ఒక్క ఏసీకేకు రూ.10వేల నుంచి రూ.20వేల వరకు తీసుకుంటున్నట్లు విమర్శలు వస్తున్నాయి. వీటిలో గుమస్తాల కమిషన్, టెక్నీకల్ అసిస్టెంట్, కొందరు అధికారులకు చేరుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. గత కొంతకాలంగా జిల్లాలో ఓ టెక్నీకల్ ఆఫీసర్ నాణ్యత లేకున్నా బియ్యాన్ని పాస్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల సూగూరు, వెల్టూరు గోదాంలో నాణ్యత లేని బియ్యం పాస్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.



దీనిపై డీఎం. జగన్మోహన్‌ను వివరణ కోరగా... బియ్యం నాణ్యత పరిశీలించిన తరవాతే గోదాంలోకి అనుమతి ఇస్తా, అలాగే రేషన్ దుకాణాలకు సరఫరా చేస్తాం.. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం.

**సీఎంఆర్‌లో నాణ్యతలేని బియ్యం:** ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత ధాన్యాన్ని మిల్లర్లకు అప్పజెప్పితే సంబంధిత ధాన్యాన్ని మిల్లర్లు సీఎంఆర్ బియ్యం రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లాలో చిట్యాల, అన్నారం, శ్రీరంగాపురం, మదనాపురం, వెల్టూర్, వీరాయిపల్లి, అల్లామాయిపల్లి, సూగుర్ ప్రాంతాల్లో గోదాంలు ఉన్నాయి. ఒక్కొక్క గోదాం 3వేల నుంచి 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉంది.అయితే మిల్లర్లు ఇచ్చే మామూళ్ల మత్తులో ఉన్న పౌరసరఫరాల శాఖ అధికారులు రెండు, మూడు సీజన్‌ల సీఎంఆర్ బియ్యం ఇవ్వకపోయినా పట్టించుకోకపోవడం.. క్వాలిటీ కూడా పరిశీలించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలో ఉన్న ఆయా మిల్లులకు గతేడాది ఖరీఫ్ సీజన్‌లో 1,43,149మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించగా,మిల్లుల నుంచి 87,915 మెట్రిక్ టన్నుల బియ్యం అప్పగించారు.. ఇంకా 7994 మెట్రిక్ టన్నుల బియ్యం బకాయి ఉంది. రబి సీజన్ లో 2,66,282మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు కేటాయించగా... 78,158 మెట్రిక్ టన్నుల బియ్యం అప్పగించారు. ఇంకా 1,01,345 మెట్రిక్ టన్నుల బియ్యం మిల్లర్లు బకాయి ఉంది.నిర్ణీత గడువులోపు బియ్యం ఇవ్వాల్సి ఉన్న

మిగతా 2లో

# ఓట్ల లెక్కింపు పై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

- కొనసాగుతున్న కౌంటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** గురువారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తాడూర్ మండలంలోని గుంత కోడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా కొనసాగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగుతున్నదా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించి, అభ్యర్థుల వారీగా నమోదైన ఓట్లను ఎన్నికల సిబ్బంది వేరు చేస్తూ లెక్కిస్తున్న ప్రక్రియను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అభ్యర్థుల సమక్షంలోని ఓట్ల లెక్కింపు పోలైన ఓట్లకు అభ్యర్థులకు చూయించి బాక్స్ లో వేసే అంశాన్ని కలెక్టర్ క్షుణంగా పరిశీలించారు. ఎన్నికైన వార్డు సభ్యుల్లో ఒకరిని మిగతా వార్డు సభ్యుల మద్దతుతో ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియను సజావుగా చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు సూచించారు.

# సర్పంచ్ అభ్యర్థులను గెలిపిద్దాం

- గ్రామపంచాయతీ అభివృద్ధి వైపు నడిపిద్దాం
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** గద్వాల నియోజకవర్గం స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మల్దకల్ మండలపరిధిలోని మేకలసోంపల్లి, అమరవాయి, పెద్దదొడ్డి, తాటికుంట గ్రామాలలో తాను బలపరిచిన సర్పంచులు అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గురువారం ప్రచారం నిర్వహించారు.గ్రామాలలో అభివృద్ధి చెందాలంటే మా తరఫున బలపరిచిన అభ్యర్థులకు గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా గెలిచి నప్పటి నుండి మల్దకల్ మండల అభివృద్ధికి కృషి చేయడం జరిగింది. ముఖ్యంగా గ్రామాలలోని మౌలిక సదుపాయాలు సి.సి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం మంచినీటి సౌకర్యం, విద్యుత్, పాఠశాలలు అదేవిధంగా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా హిందువులకు దేవాలయం దగ్గర ముస్లింలకు మసీదుల దగ్గర క్రిస్టియన్ల కు చర్చి దగ్గర కమిటీ హాల్ లను నిర్మాణం చేసుకోవడానికి ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వానితో భాగస్వాములై గద్వాల అభివృద్ధి కోసం కృషిచేయడం జరుగుతుంది ప్రభుత్వ అమలుపరిచిన సంక్షేమ పథకాలను ఎలాంటి మధ్యవర్తి లేకుండా

మిగతా 2లో

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుంది

- గ్రామాలలో ప్రతి అభ్యర్థి భారీమెజారిటీతో గెలుపుకు శ్రీకరం చుట్టాలే
- ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి





**దేవరకద్ర సూర్యన్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం గ్రామ పంచాయతీ ఎన్నిక ల్లో భాగంగా దేవరకద్ర మండలం నాగరం, పెద్ద రాజమూర్, అడివి అజీలపూర్, కోయిల్ సాగర్, వెంకటయ్య పల్లి. జినగరాల. గోపన్పల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి, గ్రామాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్. మధుసూదన్ రెడ్డి. తదనంతరం ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ చెందిన పలువురు ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తదితర గ్రామాలలో ముమ్మరంగా అభ్యర్థులను ఉద్దేశించి ప్రజల కార్యకర్తలతో కలిసి గ్రామంలోని పూర వీధుల గుండా తిరుగుతూ. ప్రచారాన్ని కాసేపు కొనసాగించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని. అన్నారు జినగరాల గ్రామంలోని నాగమ్మ .సాయిలు సర్పంచ్ అభ్యర్థి ఆధ్వర్యంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామానికి సంబంధించి ఎన్నో ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేదని రోడ్డు కంపల్సరీ ఏర్పాటు చేస్తానని ముదిరాజు కమ్యూనిటీ హాల్. మరియు ఎలక్షన్ అయిపోయిన వెంటనే ఇందిరమ్మ ఇల్లు. గ్రామంలోని ప్రాబ్లమ్స్ ఉన్న కరెంటు మోటార్లు. దగ్గర బోర్ల మోటార్ల సహాయాన్ని కూడా ఏర్పాటు చేస్తానని.. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ కొత్తగా రేషన్ కార్డులు ఇలా ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వమే అందిస్తుందని ఎవరు మాటలను నమ్మవద్దని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల పార్టీ అధ్యక్షులు.అంజిరెడ్డి. వివిధ గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు. కాంగ్రెస్ మండల గ్రామాల కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

శుక్రవారం
12 డిసెంబర్2025

## పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు స్వీకరణ : ఎంపిడివో చంద్రశేఖర్

**లింగాల, సూర్యన్యూస్:** ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. వివిధ గ్రామ పంచాయతీలో ఓటు హక్కు ఉండి ఎన్నికల డ్యూటీకి వెళ్లే సిబ్బంది మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంబంధిత ఎన్నికల విధులు కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ లు సమర్పించాలని సూచించారు.ఈ నెల 14 తుది గడువు లోగా దరఖాస్తు లు చేసుకోవాలని తెలిపారు.

## ఎన్ఆర్‌లో విద్యార్థి వివరాల సవరణకు చివరి అవకాశం

**మహబూబ్ నగర్ సూర్యన్యూస్:** ఇ-ఎన్.ఆర్. నామినల్ రోల్స్ డేటాలో మార్పుల కొరకు షెడ్యూల్ - మార్చి 2026 ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షల కార్యాలయము 27నవంబర్ 2025సర్క్యులర్‌కు కొనసాగింపుగా, 2025-26 విద్యాసంవత్సరం మార్చిలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల దరఖాస్తులలో మార్పులు చేయడానికి ఇ-ఎన్.ఆర్. డేటాలో మార్పుల షెడ్యూల్‌ను ఈ నెల 15 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల దరఖాస్తులలో అవసరమైనప్పుడు, మార్పులను అప్‌డేట్ చేయడానికి పొడిగించిన షెడ్యూల్ తేదీని ఉపయోగించుకోవాలని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఈ పనిని నిశితంగా పూర్తి చేయాలని అన్నారు. తదుపరి పరిశీలన కోసం మార్పులకు సంబంధించిన అన్ని రికార్డులను నిర్వహించాలని హైస్కూళ్ల ప్రధానోపాధ్యాయులు,ప్రిన్సిపాల్స్ అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ మార్పుల కోసం ఇంకే అవకాశమూ కల్పించబడదు లేదా పరిగణించబడదు ఇదే చివరి అవకాశం అన్నారు.

## ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి నేడు, రేపు పోస్టల్ ఓటు సౌకర్యం

### - ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాట్లు పూర్తి

**ఊట్కూర్ సూర్యన్యూస్:** మూడో విడత పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఊట్కూర్ మండల ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు డిసెంబర్ 12, 13 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసుకునే సౌకర్యాన్ని కల్పించినట్లు అధికారులు ఎంపీడీవో కిషోర్ కుమార్ తెలిపారు. కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోస్టల్ ఓటు సదుపాయం అందుబాటులో ఉంటుంది. దరఖాస్తుకు అవసరమైన పత్రాలు: పోస్టల్ ఓటు దరఖాస్తు పత్రం మూడో విడత ఎన్నికలకు సంబంధించిన విధి నియామక ఉత్తర్వు (ఆర్డర్ కాపీ) ఓటరు గుర్తింపు కార్డు, ప్రభుత్వ గుర్తింపు కార్డు, దరఖాస్తు స్వీకరించిన వెంటనే పోస్టల్ బ్యాలెట్ పత్రం జారీ చేయబడుతుందని అధికారులు పేర్కొన్నారు. విధుల్లో ఉన్న సిబ్బంది ఈ అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఎంపీడీవో కార్యాలయం సూచించింది.

## ప్రజా సంక్షేమానికి కృషి : సర్పంచ్ అభ్యర్థి చిన్న హుస్సేన్



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తారని బాలకృష్ణ పురం గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న చిన్న హుసేన్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామంలో డ్రైనేజీ నిర్మాణాలు, సిసి రోడ్ల నిర్మాణాలు ముఖ్యంగా మల్లం చెరువు బాట ఏర్పాటు దీనివలన 11 కిలోమీటర్లు వెళ్లవలసిన దారి, కేవలం కిలోమీటర్ సగం మాత్రమే అవుతుంది ,కావున ప్రధానంగా ఈ రోడ్డు ఏర్పాటుకు నా వంతు కృషి చేస్తానని హుసేన్ తెలిపారు. గ్రామంలో జంగాల కాలనీలో జంగాల వారికి ప్లాట్లు ఇప్పించేందుకు కృషి చేస్తాను, అలాగే వారికి ఇండ్లు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. గ్రామానికి నూటికి నూరు శాతం ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందరికీ చేరే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## బుడ్డేగాని తాండలో గడ్డివాము దగ్ధం



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం బుడ్డేగాని తాండలో గడ్డి వాము దగ్ధమైన సంఘటన నెలకొంది. గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పల్యా మంగ్య నాయక్ కొడుకు సేంక్రు నాయక్ ఈరోజు ఉదయం తన పొలానికి వెళ్ళగా గడ్డివామును అంటుకొని ఉన్నది. వెంటనే గ్రామ ప్రజలకు తెలియజేయగాఅప్పటికే పూర్తిగా కాలిపోయింది. బాధితుడు మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించడం వల్ల గడ్డివాము దగ్ధమైందని పేర్కొన్నారు. సుమారుగా 50 వేల వరకు నష్టం జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితుడు కోరారు.

# కొన్నూరు సర్పంచ్ అభ్యర్థి రసూల్ బి గుడూషా విన్నూత హామీలు



**మదనాపురం సూర్య:** మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారం ఇంకా ఒక్కరోజు మిగిలి ఉండడంతో ప్రచారం హెురెత్తికి ఇస్తున్నారు.కొన్నూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి రసూల్ బి గుడూషా విన్నుత హామీలుఇచ్చారు .కొన్నూరు గ్రామంలో ఆడపిల్ల పుడితే రూపాయలు 5016/-ఆడపిల్ల పేరు మీద పోస్ట్ ఆఫీస్లో ఫిక్స్ డిపాజిట్ చేసి తల్లిదండ్రుల చేతికి ఇస్తాను. కొన్నూరు గ్రామంలో యువతకు గ్రంథాలయం ఏర్పాటు చేయబడును. కొన్నూరు గ్రామంలో వ్యాయామశాల ఏర్పాటు చేయబడును. కొన్నూరు గ్రామంలో రైల్వే ట్రాక్ అవతల ఫిల్టర్ నీల సౌకర్యం ఏర్పాటు చేయబడును. మహిళలకు కుట్టు మిషన్ సెంటర్ ఏర్పాటుచేసి ఉచితంగా శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించబడును అంతేకాకుండా గతరెండు సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. కొల్లూరు, ద్వారక నగర్, కొన్నూరు తాండ, విద్యార్థులకు 1600నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా కొల్లూరు విద్యార్థులకు పై చదువుల కొరకు గ్రామస్తులకు బస్సు సౌకర్యం కల్పించారు. వేసవికాలంలో రెండు నెలల పాటు అంబలి కేంద్రం ఏర్పాటు చేశారు. కోన్నూరు విద్యార్థులకు హై స్కూల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు షూస్ టై బెల్ట్ పంపిణీ చేశారు. వర్షాకాలంలో ఇల్లు కురుస్తున్న పేదవారికి 10000వేలు విలువ గల కవర్లు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. వృద్ధులకు వికలాంగులకు అండగా చేతి కర్రలు, స్టాండ్ లు పంపిణీ చేశారు. ఏ పదవి లేకుండా గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. కోన్నూరు గ్రామ ప్రజలు ఆదరిస్తే సర్పంచి గా మరెన్నో సేవలు చేయాలని రసూల్ బి గుడూషా అంటున్నారు.

## పోలింగ్ జరిగే మండలాల్లో స్థానిక సెలవు : కలెక్టర్ పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో విడతల వారీగా ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లో పోలింగ్ రోజున, పోలింగ్ ముందు రోజున విద్యా సంస్థలకు స్థానిక సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లాలో రెండో విడతలో ఎన్నికలు జరిగే నారాయణపేట, దామరగిద్ద, ధన్వాడ, మరికల్ మండలాల్లో పోలింగ్ జరిగే ఈనెల 14న ఆదివా రం, ముందు రోజు 13న రెండవ శనివారం సాధారణ సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. మూడవ విడతలో ఎన్నికలు జరిగే మక్తల్, మాగనురు, కృష్ణా, నర్వ, ఊట్కూరు మండ లాల్లో పోలింగ్ రోజు ఈ నెల 17వ తేదీన, ముందు రోజు 16వ తేదీన అన్ని విద్యా సంస్థలకు సెలవులు ఉంటా యని కలెక్టర్ పేర్కొన్నారు. సెలవులను వినియో గించుకొని ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని ఆమె సూచించారు.

# సర్పంచ్ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం

### - మరోసారి కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని నిరూపించుకున్న రేవల్లి - ఒక్కగ్రామంలో మాత్రమే టిఆర్ఎస్ విజయం

**రేవల్లి సూర్యన్యూస్ :** రేవల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది.మొత్తం 9 గ్రామపంచాయతీ లకు జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 4 గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవగా, 2 గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ (రెబల్) స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు, ఒక చోట స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు, మరోచోట బిజెపి అభ్యర్థి గెలుపొందారు. కేవలం ఒక గ్రామంలో మాత్రం బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. విజయం సాధించిన అభ్యర్థులు వివరాలు: 1)మండల కేంద్రం రేవల్లి లో టప్ప రాజయ్య (కాంగ్రెస్) 120 ఓట్లు మెజారిటీ ,2) కొంకలపల్లి పంపురం రేణుక (కాంగ్రెస్) 40 ఓట్ల మెజారిటీ , 3)కేశంపేట బాధేపల్లి రేవతి 313 ఓట్ల మెజారిటీ (కాంగ్రెస్),4)బండారాయిపాకుల దుపం రాజు (కాంగ్రెస్ రెబల్) 20 ఓట్ల మెజారిటీ,5) నాగపూర్ అంజలమ్మా (కాంగ్రెస్ రెబల్)297 ఓట్ల మెజారిటీ,6) పాతతండా శ్రీను నాయక్ (కాంగ్రెస్ రెబల్)12 ఓట్ల మెజారిటీ. 7) శానయిపల్లి మేకల కృష్ణయ్య (బీజేపీ)137 ఓట్ల మెజారిటీ ,8) గౌరీదేవిపల్లి సింగిరెడ్డి సురేందర్ రెడ్డి (బి ఆర్ ఎస్) 270ఓట్ల మెజారిటీ తో సమీప అభ్యర్థులపై గెలవడం జరిగింది. 9) తలుపునూర్ గ్రామంలో గౌండ్ల పావని విజయం సాధించడం జరిగింది. ఈ గెలుపుతో గ్రామాలలోని గెలువు అభ్యర్థులు, ప్రజలందరూ టపాకాయలు కాలుస్తూ సంబరాలు చేసుకోవడం జరిగింది.

## సర్పంచ్ అభ్యర్థులను గెలిపిద్దాం

(మొదటిపేజీ తరువాయి)



నేరుగా అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో వచ్చిన హామీల భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంటు సబ్సిడీ గ్యాస్, సిలిండర్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయించి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు ఉచిత సన్న బియ్యం అందించడం జరిగింది. ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వం అమలుపరిచే సంక్షేమ పథకాలను మహిళా సంఘాల ద్వారా అందించడం జరుగుతుంది. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి ధార మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోటి మంది మహిళలను కోటీశ్వరు లను చేయాలని ప్రభుత్వం మహిళలకు వివిధ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించారు. భవిష్యత్తులో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు తో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందించే విధంగా నా వంతు కృషి కృషి చేస్తానని తెలిపారు. మీ గ్రామాలలో మేము బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటును నెల 14-12-2025 నాడు ఓటు వేసి వేయించి అత్యధికమైన భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, మాజీఎంపీపీ రాజారెడ్డి, మాజీ జడ్పిటిసిలు ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్, జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గోపాల్ రెడ్డి, రాజు, నాయకులు రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భూను ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, హమీద్, మహేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుమస్తాలే.. కీలకం..?

(మొదటిపేజీ తరువాయి)

జాప్యం చేస్తూ ధాన్యం పక్కదారి పట్టిస్తూ దండుకుంటున్నారు. ముడుపులకు ఆశపడి జిల్లాలో పౌరసరఫరాల శాఖ, ఎఫ్‌సీఐలో టెక్నికల్ అసిస్టెంట్లు సాంకేతికంగా పరిశీలన చేసి బియ్యన్ని పాస్ చేయాలి. అంటే మిల్లర్లు పంపిస్తున్న బియ్యంలో నూక శాతం, రంగు, గింజ తదితరవన్నీ సాంకేతికంగా పరిశీలించి అప్రూవల్ చేయాలి. వీరు చెక్ చేసిన తర్వాతే బియ్యం గోదాంలోకి వెళ్తాయి. తిరస్కరిస్తే తిరిగి మిల్లులకు చేరుతాయి.బియ్యం పాస్ చేయించడంలో ముడుపులకు ఆశపడి కొందరు ఒకే చెబుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చినిగిన గన్నీ సంచులు వచ్చిన దించుకోవద్దు. ఇక రేషన్ బియ్యం రీసైకిలింగ్ అవుతుందనే అనుమానంతో రసాయన పరీక్షలు జరపాలి.కానీ ఇవన్నీ చేయించకుండానే పాస్ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో ఓ టెక్నికల్ అసిస్టెంట్ గుమస్తాల నుంచి మిల్లర్ ద్వారా డబ్బులు ఆశపడి నాణ్యతలేని బియ్యం పాస్ చేస్తున్నట్లు వార్తలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.ఇటీవల సూగూరు గోదాం లో ఒక్క రోజు 10ఏసీకే ల నాణ్యత లేని బియ్యం పాస్ చేసినట్లు తెలియగా, వెల్టూర్ గోదాంలో నాణ్యత లేని బియ్యం పాస్ చేయగా.. మిల్లర్ కు ధాన్యం కేటాయింపులు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**గోదాంలో గుమస్తాలే కీలకం..?** ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లకు ఇస్తే, మరాడించి బియ్యం ఇవ్వాలి.ఇందుకు ప్రభుత్వం కమిషన్ ఇస్తుంది. సర్కార్ ఇచ్చే కమిషన్ పైనే కాకుండా కొందరు ధాన్యం గోల్మాల్ చేస్తూ రూ. కోట్లకు పడగలెత్తారు. నిర్ణీత గడువులోపు ఇవ్వాల్సి ఉన్న జాప్యం చేస్తూ ధాన్యం పక్కదారి పట్టిస్తూ దండుకుంటున్నారు. అయినా కొందరు అధికారులు ఇదంతా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ప్రతి మిల్లు నుంచి వచ్చే బియ్యాన్ని ఎం.ఐ.టి నూక శాతం పరిశీలించిన తరువాత గోదాం లోనికి పంపించాలి. ఆ తరువాత రేషన్ దుకాణాలకు పంపించాలి. కానీ మిల్లర్ల నుండి వస్తున్న బియ్యం ను గుమస్తాల మధ్యవర్తిత్వం వయిస్తూ నాణ్యత పరిశీలించకుండానే పాస్ చేస్తున్నట్టు ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. జిల్లాలోని మెజార్టీ రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం క్వాలిటీ లేకపోవడంతో రేషన్ డీలర్లను ప్రజలు నిలదీస్తున్నారు. జిల్లాలో 325 రేషన్ దుకాణాలు ఉండగా...రేషన్ దుకాణాల ద్వారా ప్రతి నెలా 3742 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.జిల్లాలో 5,93,000 రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందుతున్నట్లు తెలుస్తోంది.

## తాడిపర్తి పోలింగ్ కేంద్రాన్ని, పరిశీలించిన జిల్లా ఎస్పీ సునీత రెడ్డి



**గోపాలపేట సూర్య:** గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని తాడిపర్తి పోలింగ్ కేంద్రాన్ని వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి పరిశీలించారు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో భద్రత వ్యవస్థలో ఎలాంటి లోపాలు లేకుండా ఉండాలని పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు పోలింగ్ కేంద్రాల్లో ఎవరైనా అశాంతి సృష్టించే ప్రయత్నం ఓటర్లను ప్రభావితం చేయడం బూతు వద్ద గుంపులు గుమ్మి కూడటం ప్రచార ప్రయత్నాలు చేయడం ఓటర్లను భయభ్రాంతులు లేకుండా పోలింగ్ చేయడానికి పోలీసులు ఇక్కడ ఉన్నారని పోలింగ్ చుట్టూ ఒక అడుగు కూడా అనుమతి లేకుండా తిరిగే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు స్థానిక రాజకీయ నాయకులు తమ కార్యకర్తలకు నియంత్రణ వహించాలి లేకపోతే చట్టపరమైన పరిణామాలకు సిద్ధం కావాలని వివరించారు పోలీస్ సిబ్బందికి ఆదేశాలు చాలా స్పష్టమైనవి తప్పు చేసేవారికి ఎలాంటి ఉపశమనం లేదు విధి నిర్వహణలో అలసత్వం చూపేవారికి చర్యలు తప్పవని తెలిపారు ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ కృష్ణయ్య స్పెషల్ బ్రాంచి సీఐ నరేష్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గోపాల్పేట ఎస్సై నరేష్ కుమార్ సిబ్బంది ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు స్వెట్టర్ల పంపిణీ
## - దాత మేఘనాథ్ గౌడ్ ఔదార్యం



**ఐజ సూర్య న్యూస్ :** పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, అయిజ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చిన్న తాంద్రపాడు గ్రామానికి చెందిన దాత మేఘనాథ్ గౌడ్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులకు గురువారం ఆయన స్వెట్టర్లను పంపిణీ చేశారు.అయిజ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో విధులలో ఉన్న కార్మికులకు మేఘనాథ్ గౌడ్ స్వెట్టర్లు అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ, చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నందున, తెల్లవారుజామునే రోడ్లు, డ్రైనేజీల పరిశుభ్రత వంటి విధులకు హాజరయ్యే వృద్ధ కార్మికులు చలికి తట్టుకునేందుకు ఈ స్వెట్టర్లు ఉపకరిస్తాయని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ సైదయ్య సూచనల మేరకు వృద్ధ కార్మికులకు ప్రాధాన్యతనిస్తూ ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.తమ శ్రమను గుర్తించి, చలి నుంచి ఉపశమనం కలిగించే విధంగా స్వెట్టర్లు పంపిణీ చేసిన దాత మేఘనాథ్ గౌడ్‌కు పారిశుద్ధ్య కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది వీరేష్ గౌడ్, ఆనంద్, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల షెడ్యూల్ సవరించాలి
## - సామాజిక కార్యకర్త నర్సింహ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** పదవ తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్ సవరించాలి అని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఉదయభాను కు సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా గురువార వినతి పత్రం సమర్పించారు.ఏడు పరీ క్షలను నెల రోజులు నిర్వ హించడం వలన విద్యార్థులు ఒత్తిడికి గురి అవుతారని అన్నారు.ప్రతి పరీక్షకు మధ్య కనీసం రెండు రోజులు విరా మం ఇస్తే సరిపోతుంది అని తెలిపారు.రెండు పరీక్షల మధ్య విరామం మూడు నుండి 6 రోజులు రావడం వలన విద్యార్థులు సరిగ్గా రివిజన్ చేసుకోరని అన్నారు. ఈ టైం టేబుల్ వలన విద్యా ర్థులకు లాభం కన్నా నష్టమే ఎక్కువ ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను రాష్ట్ర విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకొని పోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రతిఓటరు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- జిల్లాలో శాంతియుతంగా సాగుతున్న గ్రామపంచాయతీ తొలి విడత పోలింగ్
- పోలింగ్‌పై ప్రత్యేక కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ
- నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**తెలకపల్లి సూర్య న్యూస్ :** గురువారం తెలకపల్లి మండల పరిధిలోని చిన్న ముద్దునూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తొలివిడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని 6 మండలాల్లో గురువారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమై, ప్రశాంతంగా కొనసాగుతోందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం ఓటింగ్ సరళిని పర్యవేక్షించడం జరిగింది. తెలకపల్లి మండల పరిధిలోని చిన్న ముద్దులూర్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బ్యాలెట్ బాక్స్ లకు వేసిన సీల్ల ను పరిశీలించారు . పోలింగ్ సరళిని పరిశీలించి అక్కడ ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్లకు సహాయకారిగా ఉండేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డస్కులను కూడా ఏర్పాటు చేశామని, అదేవిధంగా ప్రధమ చికిత్స కేంద్రాలను కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఓటింగ్ సరళిని పర్యవేక్షించేందుకు నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 1,118 పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. జిల్లాలో మొదటి విడత ఎన్నికల్లో మొత్తం 1,92,156 మంది ఓటర్లు ఉన్నారన్నారు.వీరందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మధ్యాహ్నం పోలింగ్ ముగిసిన అనంతరం రెండు గంటలకు అత్యంత పారదర్శకంగా సజావుగా కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించి ఓట్ల లెక్కింపు తర్వాత ఫలితాలు వెల్లడి చేయడంతో పాటు ఉపసర్పంచ్ ఎన్నికలను నిర్వహించాలని కలెక్టర్ అధికారులు సూచించారు. జరుగుతుందన్నారు.

# పోలింగ్ కేంద్రలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జోగులాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్



**గద్వాల సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల తొలి దశలో జోగులాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ గురువారం అనంతపురం గ్రామాన్ని సందర్శించి పోలింగ్ ఏర్పాట్లను సమీక్షించారు. అనంతపురం గ్రామం ఎన్నికల పరంగా క్రిటికల్ గ్రామంగా గుర్తించబడినందున, భద్రతా చర్యలను పర్యవేక్షించేందుకు డీఐజీ స్వయంగా పరిశీలన నిర్వహించారు. అనంతపురం గ్రామంలో మొత్తం 12 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కేంద్రాల పరిధిలో 3,505 మంది ఓటర్లు నమోదు కావడంతో భారీగా జనసంచారం ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది విధులు, భద్రతా ఏర్పాట్లు, ఓటర్ల సౌకర్యాలు, నిఘా చర్యలను డీఐజీ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎన్నికలు పూర్తి శాంతియుతంగా సాగడం కోసం అవసరమైన మార్గదర్శకాలు అధికారులు, సిబ్బందికి అందించారు. ఈ సందర్శనలో జోగులాంబ జోన్ డిఐజి తో పాటు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, గద్వాల్ డిఎస్పీ మొగిలయ్య, గద్వాల్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ రవి, గద్వాల్ రూరల్ ఎస్సై సిహెచ్. శ్రీకాంత్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు గ్రామంలోని మొత్తం ఎన్నికల పరిస్థితులను సమీక్షించి, ఏవైనా అనుకోని పరిస్థితులు తలెత్తకుండా అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. జిల్లాలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను బలోపేతం చేసి, ఓటర్లు భయపడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

# స్కానింగ్ చేసి లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
## - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.రవికుమార్





**అచ్చంపేట సూర్య న్యూస్ :** స్కానింగ్ పరీక్షలు నిర్వహించి లింగ నిర్ధారణ చేసిన వైద్యులపై, యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కె.రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తేదీ గురువారం అచ్చంపేట పట్టణంలోని శ్వేత స్కానింగ్ సెంటర్, ఎం,ఎంఆర్ హాస్పిటల్, శ్రీ సాయి హాస్పిటల్, మైత్రి హాస్పిటల్, శ్రీ చరిత్ర సాయి హాస్పిటల్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రైవేట్ హాస్పిటల్‌లో స్కానింగ్ చేసిన గర్భిణీ స్త్రీల వివరాలను, నిర్వహిస్తున్న రికార్డులను మరియు నివేదికలను పరిశీలించి లింగ నిర్ధారణ నిషేధ చట్టం బోర్డులను తప్పక హాస్పిటల్ బయట, లోపల తప్పకుండా ప్రదర్శించాలని, గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి అవగాహన కలిగించాలని తెలియజేశారు. అల్ట్రాసౌండ్, స్కానింగ్ మిషన్ లో పరీక్షించిన గర్భవతుల నివేదికలను మరియు రికార్డులను క్రాస్ చెక్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఏ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే 8500879884 నెంబర్ కు ఫోన్ చేయాలని, వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడునని తెలియజేశారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా ఉప మాస్ మీడియా అధికారి జి. రాజగోపాలాచారి, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆఫీస్ డిపిఎంవో మధుమోహన్, అచ్చంపేట డివిజన్ ఉప మలేరియా అధికారి బికులాల్ పాల్గొన్నారు.

**డాక్యుమెంట్లు పోయినవి**

నా పేరు జకిరా పర్వీన్, నివాసం కల్వకుర్తి గ్రామం & మండలం, కల్వకుర్తి నుండి హైదరాబాద్ వెళ్లే సమయంలో నావద్ద ఉన్న క్రింద తెలిపిన డాక్యుమెంట్లు పోయినవి.
1) 4228/2013, 2) 3162/2008, 4) 3636/2007, 4) 1767/2005, 5) 8596/2004
ఎవరికైనా దొరికినచో దయచేసి క్రింది చిరునామాకు సమాచారం అందించండి.
ఇ.నెం. 12-189/2/జి/ఎ/1, గ్రీన్‌హిల్స్ కాలనీ, విద్యానగర్, కల్వకుర్తి. 509324
సెల్ : **8106375367**

సూర్య
www.suryaa.com
శుక్రవారం
12 డిసెంబర్2025

## అమ్రాబాద్ గ్రామపంచాయతీలో బిజెపి బలపరిచిన నలుగురు వార్డు సభ్యులు ఏకగ్రీవ ఎన్నిక

### - నియామకపత్రం అందించిన ఎన్నికల అధికారి



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ లో బిజెపి బలపరిచిన నలుగురు వార్డ్ సభ్యులు. 1.చిగుర్ల నాగమ్మ,2. ఎలిజాల శిరీష,3. రాట్లావత్ మహేష్ నాయక్,4. టేకులపల్లి రజిత యాదవ్, ఏకగ్రీవం అయిన సందర్భంగా వారికి ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి శ్రీధర్ అమ్రాబాద్ కార్యదర్శి మల్లేష్ వారికి నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు, అమ్రాబాద్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నోముల శంకర్ గౌడ్, జబ్బు కృష్ణ యాదవ్, నోముల పరమేష్ గౌడ్, బాలరాజు, నోముల మోహన్ గౌడ్, టేకులపల్లి మల్లేష్ యాదవ్, సురకారపు భరత్ గౌడ్, ఎడమ పెద్దిరాజు యాదవ్,కుంభం అరుణ్ గౌడ్, బోడ అక్షయ్,తదితరులు పాల్గొన్నారు.

## దారారం గ్రామంలో అభివృద్ధిని చూసి పట్టం కట్టండి

### - ధారారం సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి లావుడ్యా శ్రీనివాసులు



**లింగాల, సూర్య న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నిక౯ల్లో భాగంగా మండలం లోని ధారారం గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి మాజీ సర్పంచ్ కవిత భర్త లావుడ్యా శ్రీనివాసులు ముమ్మరం చేశారు. గురువారం ఆయన ధారారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను పలకరిస్తూ తనకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని తన ఏజండా వివరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తన భార్య మాజీ సర్పంచ్ కవిత గత ఐదేళ్ల కాలంలో దారారం గ్రామాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి పరచడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. తనకు సర్పంచ్ గా, తన ప్యానల్ లోని వార్డు సభ్యులకు గెలిపించి పాలకులుగా అవకాశం కల్పిస్తే సమస్యలపై దృష్టి సారించి అభివృద్ధి కుంటుపడకుండా చూస్తూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో తనకు కేటాయించిన బ్యాట్ గుర్తు కు ఓటు వేసి సర్పంచ్ గా పట్టం కడితే మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఓటర్ల ను అభ్యర్థించారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### - జీలుగుపల్లి గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి ఖాత్రావత్ రవీందర్



**లింగాల, సూర్య న్యూస్:** ఒక్కసారి సర్పంచ్ అవకాశం ఇవ్వండి జీలుగు పల్లి గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇస్తూ జిలుగు పల్లి గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి కాత్రావత్ రవీందర్ జీలుగుపల్లి, జిలుగు పల్లి తాండ లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యువకుడైనా తాను సామాజిక దృక్పతంతో పనిచేస్తూ జిలుగుపల్లి గ్రామపంచాయతీలోని అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గ్రామపంచాయతీ తో పాటు జిరుగుపల్లి తండా లో కూడా మౌలిక వసతులను కల్పిస్తానని అన్నారు. ప్రజలందరి సహకారాన్ని తీసుకొని బిఆర్ఎస్ బలపర్చిన తనతో పాటు వార్డు సభ్యులకు గెలిపిస్తే జీలుగుపల్లి గ్రామపంచాయతీని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతానని అన్నారు. ప్రజలు తనకు అవకాశం కల్పించి రింగ్ గుర్తుకు ఓటు వేసి ఆదారించాలని అభ్యర్థించారు.

## గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి

### - సర్పంచ్ అభ్యర్థి దిండి సుచిత్రమ్మ



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** తిప్పుడంపల్లి గ్రామ అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దిండి సుచిత్రమ్మ అన్నారు. మాజీ సర్పంచ్ దివంగత హన్మంత్ రావు ఆశీస్సులతో నేను మీ ముందుకు వస్తున్నాను. అని తెలిపారు. మనగ్రామ యువకులు, మహిళా%-%పురుషులు, గౌరవనీయ పెద్దలు దయచేసి మంచి అభ్యర్థిని ఎంచుకొని మీఅమూల్యమైన ఓటును వినియోగించమని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను అని తెలిపారు. గతంలో మేము చేసిన ముఖ్యమైన సేవలు మరియు అభివృద్ధి పనులు, దేవాలయాలు మరియుఆధ్యాత్మిక కార్యక్రమాలు వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి, అమావాస్య కార్యక్రమాలు, విరాళాల సహాయం.పోచమ్మ గుడికి స్వంత నిధులతో రంగులు వేయడం. శివాలయం అభివృద్ధి మరియు దసరా కార్యక్రమాలకు సహకారం గణేష్ ఉత్సవ విగ్రహాలు, మండపాలకు వ్యక్తిగత విరాళాలు ,యువత మరియు క్రీడల అభివృద్ధి కొరకు గ్రామ యువత కోసం క్రికెట్ టోర్నమెంట్ ను సహకరించి ప్రోత్సహించడం. ఆడబిడ్డల సంక్షేమం గ్రామ ఆడబిడ్డల వివాహాలకు పూస్తే , మెట్టెలు సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో వాటర్ టాంకర్‌లు నిర్మించడం,వాగు తాగునీటి మోటారూకు స్వంత వ్యయం తో సహకరించడం,గ్రామంలో పలు వీధుల్లో చేతి పంపులు రిపేర్ చేయించడం,మసీదు కౌంపాండ్ వాల్ స్వంత ఖర్చుతో నిర్మించి మైనారిటీలకు సహాయం చేస్తామని తెలిపారు. విద్యార్థుల ఉన్నత చదువులకు తోడ్పాటు కొరకకొరకు,హైదరాబాద్‌లోని వివిధ కళాశాలలు మరియు హాస్టళ్లలో అడ్మిషన్లకు సహాయం. వైద్య సహాయం కోసం వ్యక్తిగతంగా ఫాలోఅప్ చేసి గ్రామస్తులకు తోడ్పాటు,కంటి, గుండె ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న వాలకి వైద్య సహాయం చేయడంపాఠశాల అభివృద్ధి,స్వంత ఖర్చులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన తరగతి గదులను నిర్మిస్తున్నాను, 10వతరగతి విద్యార్థులకునాలుగేళ్లుగా ప్రతిరోజూ సాయంత్రం అల్పాహారం అందించడం, గతంలో చెరువు కట్ట నుండి రైల్వేస్టేషన్ కి రోడ్డు వేయించాం, భవిష్యత్తుకు నా సంకల్పం అని తెలిపారు. గతంలో నేను వ్యక్తిగతంగానూ ఎన్నికైన ప్రతినిధిగానూ చేసిన సేవలను,ఇప్పుడు సర్పంచ్‌గా ప్రభుత్వ సహకారంతో మరింత బలోపేతం చేసి గ్రామ అభివృద్ధిని వేగవంతం చేయాలనుకుంటున్నాను. మీకు ఏ సమస్య వచ్చిన మా ఇంటి తలుపులు ఎప్పుడూ మీ కోసం తెరిచి ఉంటాయి.గ్రామ ప్రజల సర్వాంగ అభివృద్ధే నా లక్ష్యం అని తెలిపారు. భవిష్యత్ వాగ్దానాలు %-% మన గ్రామ అభివృద్ధి కోసం నా కృషి కోసం, ఆర్థిక సహాయం మరియు సంక్షేమం,గ్రామంలో జరిగే ప్రతి ఆడబిడ్డ వివాహానికి నా తరఫు నుండి రూ.10,116/- ఆర్థిక సహాయం అందిస్తాను, స్వయంగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో వాలంటీర్ టీచర్ కి వేతన సహకారం, అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చేస్తాను. ఇందిరమ్మ ఇళ్ల పనులు త్వరగా పూర్తయ్యేలా పూర్తి సహకారం అందిస్తాను, విద్య మరియు యువతాభివృద్ధి కి ప్రస్తుతం నా స్వంత ఖర్చుతో హై స్కూల్ పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మిస్తున్నాను,ఉన్నత విద్య మరియు ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువతకు నా మద్దతు కొనసాగుతుంది అని పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ప్రభుత్వ సహకారంతో లైబ్రరీ ఏర్పాటు చేయేందుకు కృషి చేస్తాను, క్రీడలు మరియు ఆరోగ్యం కోసం యువతను క్రీడల్లో ప్రోత్సహిస్తూ క్రీడా ప్రాంగణాన్ని, కార్యక్రమాలను అభివృద్ధి చేస్తాం, గ్రామస్తుల ఆరోగ్యాభివృద్ధికి తోడ్పడతాను. నీటి సదుపాయాలు, వాగు నీటిపైనే ఆధారపడకుండా గ్రామంలోని పలుచోట్ల బోర్లు వేయించి, వాటిని వాటర్ ట్యాంక్‌లకు కనెక్ట్ చేసే బాధ్యతను నేను తీసుకుంటాను, అవసరం ఉన్న ప్రాంతాల్లో గ్రామస్థుల కోసం వాటర్ ట్యాంకులు నిర్మిస్తాను. గ్రామంలోని మురుగు కాలువల సమస్యలను పరిష్కరించి, అవసరమైన చోట కొత్త కాలువలు నిర్మిస్తాను,రోడ్లు మరియుమౌలిక వసతులు విషయంలో రోడ్డులేని ప్రతి వీధికి ప్రభుత్వం సహకారంతో సిమెంట్ రోడ్లు వేయిస్తాను. గ్రామ శివారు నుండి శ్రీరాంనగర్ రైల్వే స్టేషన్ వరకు రోడ్డు నిర్మాణం ప్రభుత్వ సహాయంతో పూర్తిచేస్తాను, తిపుడంపల్లి వీరారాఘవపురం మధ్య రహదారిని అభివృద్ధి చేసి రైతులకు మేలు కల్పిస్తాను. వైకుంఠదామం కు సి సి రోడ్డును ప్రభుత్వం సహకారంతో అభివృద్ధి చేస్తాను, సామూహిక వసతులు మరియు దేవాలయాలు విషయంలోచెన్నకేశవస్వామి దేవాలయం లో ఇపుడు ఉన్న రేకుల షెడ్డు స్థానంలో కాంక్రీట్ స్లాబ్ వేయిస్తాను,గ్రామంలో రైతుల ధాన్యనిల్వల కోసం గిడ్డంగులు ఏర్పాటు చేస్తాం,గ్రామంలో ప్రతి వీధికి విధి దీపాలు ఏర్పాటు చేస్తాం. గ్రామంలోని ప్రతి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తాను అని తెలిపారు.

## రెండో విడత ఎన్నికల ప్రచారం నేటితో సమాప్తం : కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే నారాయ ణపేట, దామరగిద్ద, ధన్వాడ, మరికల్ మండలాల పరిధిలో ఈ నెల 12 సాయంత్రం 5 గంటల వరకే ఎన్నికల ప్రచారం ముగించాలని, ఆ రోజు సాయంత్రం 5 గంటల తర్వాత నుంచి ప్రచార కార్యక్రమాలు నిషేధం అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు. రెండో విడత పోలింగ్ ప్రక్రియను పురస్క రించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో ఈ నెల 14న ఆయా మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుందని ఆమె తెలిపారు. ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్ర మాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగి సేంత వరకు ఆంక్షలు అమ లులో ఉంటాయని తెలిపా రు. 44 గంటల సైలెన్స్ పీరి యడ్ సమయంలో పై మండ లాలలో ఎవరు కూడా బహి రంగ ఎన్నికల ప్రచారం చేయ రాదని అన్నారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఎం.సి.సి బృందా లు, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఈ నెల 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 5.00 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు పై మండలాల్లో మద్యం షాపులను, కల్లుదుకాణాలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## గ్రామ అభివృద్ధికి బీజేపీ మద్దతుదారులను గెలిపించండి

### - నాగురావు నామాజి పిలుపు

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మద్దతుదారులను గెలిపించాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, ఈ అభివృద్ధి మరింతగా కొనసాగాలంటే బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడం అవసరమని ఆయన స్పష్టం చేశారు. ?గురువారం నాడు ఊట్కూర్ మండల కేంద్రంలో నాగురావు నామాజి పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా, సర్పంచ్ అభ్యర్థిగా బీజేపీ బలపరిచిన మొగతిమ్మకోల రేణుక భరత్‌ను 'ఫుట్‌బాల్' గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ?ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, వైద్యం, మహిళా సంక్షేమం, రహదారులు, బాలికల సంరక్షణ, రైతు సంక్షేమం, కార్మిక సంక్షేమం వంటి అనేక సంక్షేమ పథకాలతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని నామాజి తెలిపారు. పేదల ఆకలి తీర్చేందుకు ఉచిత బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలను కూడా కేంద్రం అమలు చేస్తోందని గుర్తు చేశారు. గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. ?తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయలేదని నాగురావు నామాజి



విమర్శించారు. తెలంగాణలో గ్రామాభివృద్ధి జరగాలంటే, నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అందిస్తున్న తోడ్పాటును దృష్టిలో ఉంచుకుని బీజేపీ మద్దతుదారులను గెలిపించాలని కోరారు. ?సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న బీజేపీ మద్దతుదారులకు ప్రజలు పూర్తి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు జి. నింగిరెడ్డి, రతాంగ్ పాండురెడ్డి, భాస్కర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చిట్యాల గ్రామంలో జోరుగా బిజేపి ప్రచారం



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వనపర్తి మండలం చిట్యాల గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బరకం గోవిందమ్మ గ్రామంలో జోరుగా ప్రచారం చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మాట్లాడుతూ చిట్యాల గ్రామంలో మొదటి సారిగా సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికకు బీజేపీ సొంతంగా పోటీ చేయడం జరుగుతుందని, గ్రామంలో మహిళలు, రైతులు, యువత బిజెపి పార్టీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీని అందరిస్తున్నారని అన్నారు. గత 30 -40 ఏళ్లుగా తెలుగుదేశం, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు అవకాశం ఇచ్చామని, ఈఎన్నికల్లో బిజెపి పార్టీకిఓటు వేస్తామని బహిరంగంగానే చెబుతున్నారని పేర్కొన్నారు.గత పార్లమెంటు ఎన్నికల్లో అధికార పార్టీకి దీటుగా బీజేపీకి మద్దతుగా నిలిచిన గ్రామ ప్రజలు, ఈసారి కూడా అదే రీతిలో స్పందించి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. పాల్గొన్న వారిలో బిజెపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, పెద్ది శారద, నాయకులు పోతు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యం : సర్పంచ్ అభ్యర్థి లక్ష్మీ ఖాజన్న



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** పిన్నంచర్ల గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి లక్ష్మీఖాజన్న అన్నారు. పిన్నంచర్ల గ్రామ అభివృద్ధికై ఒక పేదింటి బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని తెలిపారు. అధిక శాతం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి కృషి చేస్తానని, పిన్నంచర్ల లిఫ్ట్ ప్రారంభానికి కృషి చేస్తామని, బీమా పేస్టూ కాలువ 40 లక్షలతో కాంక్రీట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇదివరకు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత ఈ కాలంలో రెండు కోట్ల వరకు పనులు చేయడమైనదని తెలిపారు అలాగే గ్రామంలో నూతన వృద్ధులు, వితంతులు, వికలాంగులకు పెన్షన్ల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

## ఊట్కూర్‌లో ఓటర్ స్లిప్‌ల పంపిణీ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమం

### - గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు ముమ్మరం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్ల లో భాగంగా, ఎన్నికల సిబ్బంది ఓటర్లకు స్లిప్‌లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం ఈ పంపిణీ జరిగింది. ?ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కోరారు. ఓటర్ స్లిప్‌లో తమ పోలింగ్ కేంద్రం వివరాలు, ఓటు సంఖ్య మరియు ఇతర ముఖ్య సమాచారం ఉంటుందని తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్లు తప్పనిసరిగా ఏదైనా గుర్తింపు కార్డుతో పాటు ఈ స్లిప్‌ను వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఇతర సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొని, ఓటర్లకు స్లిప్‌ల పంపిణీలో సహకరించారు. ఎన్నికల నియమావళిని అనుసరించి ఓటర్లందరికీ సకాలంలో స్లిప్‌లు అందజేయాలని కార్యదర్శి సిబ్బందికి ఆదేశించారు.

## ధరూర్ గ్రామ సర్పంచ్ గా భారీ మెజార్టీతో విజయఢంకా మోగించిన డీ.అర్. విజయ్ కుమార్



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసిన డీ.ఆర్.విజయ్ కుమార్ 2616 ఓట్ల మెజార్టీతో విజయఢంకా మోగించారు. డి.అర్. విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇంత పెద్ద విజయాన్ని అందించినందుకు ధరూర్ గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటా నా గెలుపు కోసం ఓట్లు వేసిన ఓటరు మహాశయులకు, నిరంతరం నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒకరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికలు

- ఐదు మండలాల్లో 1,03,225 ఓట్లు పోల్
- ఓటు హక్కును వినియోగించుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. చిన్నా రెడ్డి
- పోలింగ్ తీరును వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ. సునీత





**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వనపర్తి జిల్లాలోని 5 మండలాల్లో జరిగిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది .గురువారం ఉదయం 7 గంటల నుండి ప్రారంభమయి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు అన్ని పోలింగ్ కేంద్రాల్లో సకాలంలో ఎన్నికలు పూర్తి కాగా, ఘనపూర్ గ్రామ పంచాయతీలో మధ్యాహ్నం 1.00 గంట వరకు పోలింగ్ కేంద్రంలో ఉన్న ఓటర్లందరికీ ఓటింగ్ పూర్తి చేయించారు.మధ్యాహ్నం 1.00 గంట వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు పోలింగ్ కేంద్రాల గేట్లు మూసి క్యూ లైన్లలో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు.జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిశాయి.ఆయా కేంద్రాలకు వద్ద పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన శాంతి భద్రతలు అమలు చేశారు.తొలివిడతలో పోలింగ్ జరిగిన ఘనపూర్, పెద్దమందడి, గోపాల్పేట, రేవల్లి,ఏదుల ఐదు మండలాల్లో మొత్తం కలిపి 1,03,225 ఓట్లు పోల్ కాగా, 84.9 వోటింగ్ పర్సంటేజీ నమోదయింది. గోపాల్ పేట మండలం జయన్న తిర్మలాపూర్ గ్రామంలో ఓటు హక్కును రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. చిన్నా రెడ్డి వినియోగించుకున్నారు. ఎన్నికల పోలింగ్ తీరును కలెక్టరేట్ నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా కలెక్టర్. ఆదర్శ్ సురభి, ఎస్పీ. సునీత, ఎన్నికల పరిశీలకులు మల్లయ్య భట్టు, వ్యయ పరిశీలకులు శ్రీనివాస్ లతో కలిసి పర్యవేక్షించారు.

## ఎన్నికల వ్యయంపై అవగాహన

### - ఎంపిడివో చంద్రశేఖర్



**లింగాల, సూర్య న్యూస్ :** ఎన్నికల కమిషన్ నియ మావళికి లోబడి ఖర్చు చేయాలని ఏపిడివో చం ద్రశేఖర్ తెలిపా రు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల్లో నిర్వహణ వ్యయంపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. రోజువారిగా చేసే ఖర్చుల వివరాలను తప్పనిసరి అధికారులకు అందజేయాలని సూచించారు. 5 వేల జనాభా కలిగి ఉన్న గ్రామ పంచాయతీలో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు రూ.2.5 లక్షలకు మించి ఖర్చు చేయొద్దని వివరించారు. 5 వేల లోపు జనాభా కలిగిన గ్రామాల్లో సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థి రూ.1.5లక్షల వరకు ఖర్చు చేసుకునే అవకాశం ఉందని ఖర్చుల వివరాలను తప్పని సరిగా అధికారులకు రోజువారిగా అందజేయాలని వివరించారు. ఎన్నికల నియమావళి ఇచ్చిన నిబంధనల ప్రకారమే ఖర్చు చేయాలని, అంతకంటే ఎక్కువ ఖర్చు చేస్తే ఎన్నికల నియమావళి ప్రకారం గెలుపు అనర్హతగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తాహసీల్దార్ వెంకటేష్, ఎంపివో రాముడు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలను కుటుంబ సభ్యులుగా చూసుకుంటా

### - సర్పంచ్ అభ్యర్థి మహేశ్వరి నర్సింగ్ రావు



**కోయిల్ కొండ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న ప్రజలు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే ప్రజలను కుటుంబ సభ్యులుగా చూసుకుంటానని సర్పంచ్ అభ్యర్థి మహేశ్వరీ నర్సింగ్ రావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న ప్రజలు బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచార కార్యక్రమం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న ప్రజలకు నిరంతర నిరంతరం అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలియజేశారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఆదుకుంటానని ఆమె హామీ ఇచ్చారు.

## పల్లెల మరింత అభివృద్ధి కోసం బిజెపి మద్దతు దారులను గెలిపించండి

### - బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నదని మరింత అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయతీ ఎన్నిక ల్లో బీజేపీ తరుపున పోటీ చేస్తు న్న అభ్యర్థులను గెలిపించా లని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందునామాజీ ఒక ప్రకటనలో కోరారు. విద్యా,వైద్యం,మహిళ సంక్షేమం,రోడ్లు,బాలిక సంరక్షణ, రైతు సంక్షేమం,కార్మిక సంక్షేమం మొదలు పెదల ఆకలి తీర్చిందుకు ఉచిత బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చి అభివృద్ధికి కృషి చేస్తున్న కేంద్రానికి మద్దతుగా నిలబడాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న రూపాయి నిధు లు గ్రామా లకు ఇవ్వలేదనీ విమర్శించారు. తెలంగాణలో గ్రామాభివృద్ధి జరగాలన్న కేంద్ర నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి తోడ్పడు తున్నందునబీజేపీ మద్దతు దారులను గెలిపించాలని అన్నారు. సర్పంచ్,వార్డు సభ్యులు గా పోటీ చేస్తున్న బీజేపీ మద్దతుదారులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.

## జిల్లాలో తొలి విడత పంచాయితీలో శాతం 84.58 పోలింగ్

**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేటజిల్లాలో గురువారం జరిగిన మొదటి విడత పోలింగ్‌లో 84.58 శాతం నమోదు అయింది. గుండుమల్, కోస్గి,కొత్తపల్లి, మద్దూరు మండలాల్లో గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు.నాలుగు మండ లాల్లో కలిపి మొత్తం 66,689 ఓట్లు ఉండగా, 56,403 ఓట్లు పోల్ అయ్యాయి. మధ్యా హ్నం ఒంటి గంట వరకు 84.58 శాతం పోలింగ్ నమోదు అయింది. అయితే నాలుగు మండలాల్లో మొత్తం 34,146 మంది మహిళా ఓటర్లకు గాను 27,837 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మొత్తం 32,540 మంది పురుష ఓటర్లకు గాను 28,566 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా నాలుగు మండలాలలో అత్యధికంగా కోస్గి మండలంలో 86.7 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా గుండుమల్ మండలంలో 83.06 పోలింగ్ నమోదు అయింది. మండలాల వారిగా అయిన పోలింగ్ శాతం : గుండుమల్ మండలంలో మొత్తం ఓటర్లు 15,534 మంది ఓటర్లు ఉండగా, 12,903 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో మొత్తం 83.06 శాతం పోలింగ్ నమోదు అయింది.కోస్గి మండలంలో మొత్తం ఓటర్లు 16,805 మంది ఉండగా, 14,570 మంది ఓటు హక్కు వినియో గించుకున్నారు. ఈ మండ లంలో 86.7 శాతం పోలింగ్ నమోదు అయింది.కొత్తపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 12,753 మంది ఉండగా, 10,466 మందిఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మండలంలో 83.17 శాతం పోలింగ్ నమోదు అయింది. ఇక మద్దూరు మండలంలో మొత్తం ఓటర్లు 21,597 మంది ఉండగా, 16,552 మంది ఓటు హక్కు విని యోగించుకున్నారు. మొత్తం నాలుగు మండలాలు కలిపి 84.58 శాతం పోలింగ్ నమోదు అయింది.

## అభివృద్ధిని మీ కంటి ముందు ఉంచుతా

### - కొండనాగుల గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాట్రాజు పద్మ.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొండనాగుల గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాట్రాజు పద్మ కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి కాట్రాజు పద్మ మాట్లాడుతూ ఈనెల 17న జరిగే గ్రామ పంచా యతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధి ప్రరమావదిగా భావించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాభివృద్ధిని మీ కంటి ముందు ఉంచుతానని నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో గ్రామ పెద్దల సహకారంతో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానని ప్రజలకు హామీ ఇస్తున్నారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సేవకై మీ ముందుకు వస్తున్న కాట్రాజు పద్మ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఆశీర్వదించి కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ఓటర్ దేవుళ్లను వేడుకుంటుంది.

## కోస్గి, గుండుమాల్ మండలాలలో ప్రశాంతంగా పోలింగ్



**కోస్గి సూర్యన్యూస్:** నారాయణ పేట జిల్లాలోని గుండుమాల్, కోస్గిమండలాల పరిధిలోని గ్రామ పంచాయతీలలో ప్రారంభమైన మొదటి విడత ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. వణికించే చలిలోనూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకున్నారు. ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. స్థానిక ఎన్నికలు కావడంతో అభ్యర్థులు ఓటర్లను హైద్రాబాద్,ముంబాయి, పూణే తదితర ప్రాంతాల నుండి రప్పించారు. జిల్లాలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ నుంచి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు. గుండు మల్ మండలంలో 83.06 శాతం, కోస్గి మండలం లో 86.7 శాతంగా నమోదు అయ్యింది. కోస్గిమండలంలోని సర్జఖాన్ పెట్, ముశ్రీఫ్ఫా, మిర్జాపూర్, చంద్రవంచ, ముంగిమల్ల గ్రామాలలో సర్పంచ్ ఎన్నికలు హెూరాహెూరీగా కొనసాగాయి.ప్రతి ఓటు కీలకం కావడంతో గ్రామాలలో ఓట్లేసేందుకు వృద్ధులు సైతం ఓటింగ్ లో పాల్గొన్నారు.పోలింగ్ సందర్భంగా పోలీస్ సిబ్బంది,ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ



**గద్వాల సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు గురువారం ధరూర్, గోనుపాడు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించడ జరిగింది. జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. ధరూర్ మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, భద్రతా ఏర్పాట్లు మరియు పోలింగ్ రోజున సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. ధరూర్ మండలంలో మొత్తం 14 పోలింగ్ కేంద్రాలు, సుమారు 4700 మంది ఓటర్లు ఉండగా, ఈ గ్రామాన్ని ఎన్నికల దృష్ట్యా క్రిటికల్ గ్రామంగా గుర్తించబడింది. ఈ నేపథ్యంలో ఎస్పీ స్థానిక పోలీసు అధికారులకు శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. తరువాత, జిల్లా ఎస్పీ గోనుపాడు గ్రామాన్ని కూడా సందర్శించారు. ఇక్కడ మొత్తం 1,400 మంది ఓటర్లు ఉండగా, 3 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఎస్పీ ప్రతి కేంద్రంలోని ఏర్పాట్లు, సిబ్బంది సిద్ధత, భద్రతా చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు.

## నూతనంగా గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు

**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండలంలోని 38గ్రామ పంచాయితీలకు జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు అమ్మాపూర్-రవనీల, బట్టోనిపల్లి తండా-స్వాతి,చెన్నారెడ్డిపల్లి-బడుగుల నవనీత,చౌడూర్-కోట సునీత, ధర్పల్లి-కావలి బాలకిష్టమ్మ, దయాపంతులపల్లి-కమలమ్మ, దేపల్లి-ప్రణవి, గురుకుంట-రవీందర్ రెడ్డి, హాజీలాపూర్-లక్ష్మమ్మ, హన్మసానిపల్లి-భీమయ్య,ఇప్పటూర్-రవి కిరణ్, జంగమయ్యపల్లి-విశాల,కాకరజాల తాండ-సంతోష్ నాయక్, కాకర్ల పహాడ్-బాలయ్య,కామారం-వెంకటేష్,కారుకొండ-సంతోషి కుమారి,కారూర్-శంకర్, కేశవరావుపల్లి-వెంకటయ్య,కిషన్ గూడ-లవడ్యా లచ్చి,కోలగుట్ట తాండ-కమలమ్మ, కొల్లూర్-సేవ్య నాయక్, కొండాపూర్-రాఘవేందర్, కూచూర్-సుమతమ్మ, లింగంపల్లి-ఎర్రోళ్ల యాదగిరి,లోకిరేవు-అనసూయ, మల్లారెడ్డిపల్లి-తోట్ల రాములు,మెట్టుగడ్డ తాండ-లక్ష్మణ్ నాయక్,నవాబుపేట-గీతారాణి,పోమాల్-కవిత,రామ్ సింగ్ తాండ-జ్యోతి, రేకుల చౌడపూర్-అఖిల, రుద్రారం-రవి,సిద్దోటం-మల్లేష్ గౌడ్, తీగలపల్లి-లక్ష్మమ్మ, తిమ్మాయపల్లి-రాములు, ఊరంచుతాండ-రత్నమ్మ, వెంకటేశ్వర తాండ-లింబ్య నాయక్, యన్మన్ గండ్ల-రంజిత్ గౌడ్.

## మూడవ విడత పోలింగ్ సిబ్బంది రెండోవ విడత ర్యాండమైజేషన్ పూర్తి : కలెక్టర్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి సంబంధించిన 3వవిడత పోలింగ్ సిబ్బంది రెండోవ విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి, టీ-పోల్ పోర్టల్ ద్వారా ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా 7 మండలాలలోని రెండో విడతలో నిర్వహించే 151 గ్రామ పంచాయతీలు, 1412 వార్డులకు ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు (పీఓ), ఓపిఓలకు (ఓపిఓ) ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల సంఘం నియమావళిని పరిగణనలోకి తీసుకొని ఈ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని పరిశీలకులు వివరించారు. రెండో విడత గ్రామపంచాయతీ సంబంధించి 4106 సిబ్బంది (పీఓలు , ఓపిఓలు కలిపి) రాండమైజేషన్ ద్వారా పోలింగ్ విధులకు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, పి అమరేందర్, దేవ సహాయం, వ్యయ పరిశీలకులు భీల్లా నాయక్, డిపీఓ శ్రీరాములు ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బందోబస్తును పరిశీలించిన జిల్లా ఎస్పి



**మద్దూరు సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా పరిధి లో జరుగుతున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మద్దూరు, కొత్తపల్లి, గుండుమల్, కోస్గి మండలాలలో ఎన్నికల సరళి, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్త్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గురువారం పరిశీలించారు. దొరేపల్లి, గుండుమల్, సజ్జఖన్ పేట్, ముశ్రీఫా, బోగారం తదితర పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా శాంతి యుత వాతావరణం సర్పంచ్ ఎన్నికలు కొనసాగేలా చూడాలని అలాగే పోలీసులు అప్ర మత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. గ్రామ పంచా యతీ ఎన్నికలు సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేష న్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఓటు వేయడా నికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడా లని, క్యూ లైన్ లో ఉండేలా చూడాలని ఆయనతెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలీస్ విభాగం హై అలర్ట్‌లో కొనసాగాలని,శాంతి%-%భద్రతలను కాపాడడంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతగా ఉండాలని తెలిపారు. నాల్గు మండలలో ఎన్నికలు ప్రశాంతంగాజరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**దామరగిద్ద సూర్యన్యూస్:** మండలపరిధిలోని చాకల్ వానిపల్లి గ్రామంలో 9వ అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమం గురువారం నారాయణపేట జిల్లా కేంద్రం నుండి అప్పి గురుస్వామి, కాకర్ల భీమయ్య గురుస్వామి, బాబు గురు స్వాములు మరియు గ్రామ ప్రజల సహకారంతో, గ్రామ అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మొదట గురు స్వాములు గణపతి,సుబ్రహ్మణ్య మాలికపురాత్తమ్మ, పదు నెట్టాంబడి అయ్యప్ప స్వామి వారికి పవిత్ర జలాలతో, పంచామృతాలతో అభిషేకాది ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని అన్నదాత ఏనుముల పెద్ద వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు అలాగే గ్రామస్తులు పెద్ద మొత్తంలో వస్తువు,ధనము,ధాన్యం రూపాన పెద్ద ఎత్తున స్వామివారికి విరాళాలు అందించారు. అనంతరం పడి వెలిగించి మంగళహారతులు ఇచ్చి స్వామివారికి మహా నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వామి, బాబు గురుస్వామి, వెంకటేష్ గురు స్వామి మరియు సన్నిధానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు రాయవరం పంచాయతీ రూపులేఖలు మారుస్తా

### - గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి పెరుమాళ్ళ నాగవేణి నాగరాజు



**లింగాల, సూర్య న్యూస్:** గ్రామ పంచాయతీని అన్ని విధాల అభివృద్ధితో పాటు మౌళిక వసతుల కల్పనకు కృషి చేసి గ్రామ రూపురేఖలు మారుస్తానని క్యాంపు రాయవరం పంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి పెరుమాళ్ళ నాగవేణి నాగరాజు అన్నారు. గురువారం గ్రామంలో పెద్ద ఎత్తున మహిళ లు, గ్రామస్థులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి, మహిళలకు బొట్టు పెట్టి తనతో పాటు తన ప్యానల్ వార్డు సభ్యులకు ఓటువేసి గెలిపిస్తే గ్రామాభివృద్ధికి చేయబోయే పనులను వివరించారు. గ్రామంలో వీధి దీపాలు, సీసీ రోడ్లు,డ్రైనేజీ, మంచినీటి సమ స్యలను పరిష్కరించడంతో పాటు గ్రామాన్ని సర్వసుందరంగా మారుస్తానని హామీ నిచ్చారు. పంచాయతీకి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో ప్రత్యేక నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. సిఎం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానన్నారు. గ్రామంలోనే వృద్ధులకు పింఛన్లు సరఫరా చేయించి వారి ఇబ్బందులను తొలగిస్తామని అన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలం దిస్తానని గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా క్షణాల్లో వాలిపోతానని హామీ నిచ్చారు. ఈ నెల 17న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థించారు.

## స్థానిక పోరులో కాంగ్రెస్ సర్పంచుల విజయదుందుబి

**తెలకపల్లి సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో మండలంలో మొత్తం28 గ్రామపంచాయతీ గాను3 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా గురువారం 25 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధికసంఖ్యలో విజయ దుందుభి మోగించారు. హెూరా హెూరీగా నువ్వా నేనా అన్నట్టు సాగిన స్థానిక పోరులో మండలంలో ఎక్కువ శాతం ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపి కాంగ్రెస్ పార్టీ సర్పంచులుగా గెలిపించారు. ఇప్పటివరకు ప్రకటించిన ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎక్కువ సర్పంచులు గెలిచారు. 1) దాసు పల్లి గ్రామ సర్పంచిగా జిల్లెల్ల శ్రీదేవి కాంగ్రెస్, 2)జంగమోనిపల్లి గ్రామ సర్పంచిగా కొట్టే తిరుపతయ్య కాంగ్రెస్, 3) గౌతంపల్లి గ్రామ సర్పంచుగా కాటమొని సునీత కాంగ్రెస్, 4) చిన్న ముద్దనూరు గ్రామ సర్పంచిగా రుక్సానా బేగం కాంగ్రెస్, 5) గడ్డంపల్లి గ్రామ సర్పంచిగా బొక్క వెన్నెల కాంగ్రెస్, 6) పెద్దూరు గ్రామ సర్పంచిగా చక్రవర్తి గౌడ్ కాంగ్రెస్, 7) కమ్మరెడ్డి పల్లి గ్రామ సర్పంచిగా కొత్త మమత కాంగ్రెస్, 8) గౌరవరం గ్రామ సర్పంచిగా ప్రసన్న కాంగ్రెస్, 9) రాకొండ గ్రామ సర్పంచ్ గా బి స్వామి కాంగ్రెస్., 10) వట్టిపల్లి గ్రామ సర్పంచిగా విష్ణువర్ధన్ రావు కాంగ్రెస్, 11) బొప్పల్లి గ్రామ సర్పంచిగా నవ్యకాంగ్రెస్, 12)బోడబండ తండా మూడవత్ మోతిరామ్ స్వతంత్ర, 13) పర్వతాపూర్ గ్రామ కోట్ర ప్రసన్న బిఆర్ఎస్, 14) నడిగడ్డ గ్రామ శశికళ బిఆర్ఎస్, 15) జమిస్తాపూర్ గ్రామ సర్పంచ్ గా నాగమ్మ బి ఆర్ ఎస్, 16) అనంతసాగర్ గ్రామ సర్పంచ్‌గా గౌరీ బిఆర్ఎస్, 17) గోలగుండం గ్రామ సర్పంచ్ గా గోవర్ధన్ రావు బీఆర్ఎస్, 18. లక్నారం గ్రామ సర్పంచిగా బిఆర్ఎస్ అభ్యర్థి సువర్ణ, 19. తెలకపల్లి సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్ము చంద్రశేఖర్, 20.పెద్దపల్లి సర్పంచ్ అభ్యర్థిగా బుగ్గ స్వామి కాంగ్రెస్

## సొంత గ్రామంలో ఓటు వేసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి




**గోపాలపేట సూర్య :** రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర జి చిన్నారెడ్డి మండల పరిధిలోని జయన్న తిరుమలాపురం సొంత గ్రామంలో గురువారం ఓటును వేశారు మొదటి విడతలో గోపాలపేట మండలం ఉండడంతో ఆయన ఓటు వేశారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను చూసి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు గ్రామ అభివృద్ధికి ఎవరైతే కృషి చేస్తారో వారిని ఎన్నుకోవాలని తెలిపారు.

## పారుచర్ల గ్రామపంచాయతీ సర్పంచుగా వెంకటేశ్వరమ్మ ఘన విజయం విజయం



**ధరూర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని పారుచర్ల గ్రామ సర్పంచ్‌గా వెంకటేశ్వరమ్మ భర్త సురేందర్ రెడ్డి 847 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సమీప ప్రత్యర్థిపై భారీ మెజారిటీతో గెలుపొందినట్లు గ్రామస్థులు తెలిపారు. వెంకటేశ్వరమ్మ గెలుపుతో ఎమ్మెల్యే వర్గీయులు సంబరాలు జరుపుకున్నారు. వెంకటేశ్వరమ్మ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** సాధారణ గ్రామ పంచాయతీ మొదటి విడత జరుగుతున్న ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడ తలో జిల్లాలోని మద్దూరు కొత్తపల్లి గుండుమాల్ కోస్గి మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగ నున్న పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో గుర్తిం చిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, నోడల్ అధికారి సాయిబాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డీ పీ ఆర్ వో రషీద్, పశు సంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం

### - 74 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన కలెక్టర్

**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించి గైర్హాజరు అయిన 74 మంది ఎన్నికల సిబ్బందికి షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం జరిగిన మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల విధులకు జిల్లా వ్యాప్తంగా 74 మంది ఎన్నికల సిబ్బంది గైర్హాజరయ్యారని, వారికి షోకాస్ నోటీసులు పంపినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

### గత పదేళ్ల కాలంలో సొంత పనులు తప్పా..

# ప్రజలను పట్టించుకోని నాయకులు



- గత పాలకులు చేసిన నిర్లక్ష్యం వల్లే వెనకబడ్డ అచ్యుతాపురం గ్రామం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే. మేఘా రెడ్డి

**సూర్య, వనపర్తి ప్రతినిధి:** పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు వనపర్తి నియోజకవర్గంలో భూములు కబ్జా చేసుకుని ఫామ్ హౌస్ లు కట్టుకున్నారు తప్పా ప్రజలను పట్టించుకున్న పాపానపోలేదని,నేడు రేవంత్ రెడ్డి పాలనలో అభివృద్ధి పనులు చూసి టిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని వనపర్తి ఎమ్మెల్యే. తూడి మేఘా రెడ్డి విమర్శించారు. వనపర్తి మండలం అచ్యుతాపురం, రాజపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత పాలకులు చేసిన నిర్లక్ష్యం వల్లే అచ్యుతాపురం గ్రామం వెనుకబడిందని, నాడు ఎమ్మెల్యే. మేఘా రెడ్డి సహకారంతో పలు అభివృద్ధి పనులు చేయించుకున్నామని మాజీ సర్పంచ్ పాపిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుంటే వనపర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్
గౌడ్,మాజీ జిల్లా అధ్యక్షులు పి
ప్రధాన కార్యదర్శి తిరుపతయ
నియోజకవర్గ సమన్వయకర్త
మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీ
వైస్ చైర్మన్. కృష్ణ,మాజీ కౌన్సిల



షఫీ, అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పాలనలో రోడ్డు ఎక్కిన రైతాంగం

- రామన్నగట్టు రిజర్వాయర్ నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- నిర్మాణం కోసం ప్రజలతో కలిసి సెక్రటేరియట్ ముట్టడిస్తా
- గ్రామ గ్రామాన కనిపిస్తున్న మన అభివృద్ధి
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూరియా కోసం రైతాం గం రోడ్డు ఎక్కేలా చేసిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వ్యాఖ్యనించారు. రెండవ విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి మండలం కాసింనగర్, నాగమ్మ తండా,కందిరీగ తండాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత సాగు నీటి కోసం రూ.50కోట్లు మంజూరి చేయించి "రామన్న గట్టు రిజర్వా యర్" నిర్మాణం కోసం పూనుకున్నామని, దురదుష్టవశాత్తు ప్రభుత్వం అధికారం కోల్పోవడం వల్ల ముందుకు సాగలేదన్నారు.ఈ ప్రభుత్వం రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణంలో నిర్లక్ష్యం చేస్తుందని, అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణ పనులు వెంటనే చేపట్టకపోతే ప్రజలతో కలసి సెక్రటేరియట్ ముట్టడిస్తా అని హెచ్చరించారు. ఏనాడైనా కేసిఆర్ హయలో యూరియా కోసం రైతులు రోడ్డు ఎక్కినారా?కానీ నేటి ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు రోడ్డు పాలైనారని, కరెంట్ కోతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని మండిపడ్డారు. మద్దతు ధర,బోనస్ లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని కష్టాలు అనుభవించి కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే, ప్రజల అమాయకత్వాన్ని ఆసరగా చేసుకొని సంక్షేమ పథకాలు రద్దు చేస్తారని విమర్శించారు. ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గట్టు యాదవ్, రమేష్ గౌడ్, విజయ్ కుమార్, వేణు గోపాల్, గంధం పరంజ్యోతి, నరసింహ, చిట్యాలరాము, గులాం ఖాదర్ ఖాన్, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఇమ్రాన్, జోహెబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మండల గ్రామ పంచాయతీ సర్పంచ్ విజేతలు

**ధరూర్ సూర్యన్యూస్:** మండలంలోమొదటి విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. మండలంలో మొత్తం 28 గ్రామపంచా యతీలు ఉన్నాయి నాలుగు ఏకగ్రీవ గ్రామ పంచాయతీలు ర్యాలంపాడు, జాంపల్లి, చిన్న పాడు, ద్యగాదొడ్డి గ్రామాలు ఏకగ్రీవం కాగామిగిలిన గ్రామ పంచాయ తీలకు నిన్న ఎన్నికలు జరిగాయి. మండలంలో మేజర్ గ్రామ పంచాయతీగా ధరూర్ గ్రామ సర్పంచ్ గా డి.ఆర్. విజయ్ కుమార్ అత్యధిక మెజారిటీతో 2616 మెజారిటీతో గెలుపొందారు. బూరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా విజెయులు 195 మెజారిటీ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందాడు. నీలా అల్లే నీలాహళ్లి గ్రామ సర్పంచుగా రంగారెడ్డి 278 గెలుపొందాడు. నాగర్‌దొడ్డి గ్రామ సర్పంచుగా మల్లారెడ్డి 33 మెజారిటీతో, గ్రామ సర్పంచ్గా వామన్ పల్లి గ్రామ సర్పంచ్ పర్ణిక రెడ్డి 380 మెజారిటీతో, కోతుల గిద్ద గ్రామ సర్పంచ్ గా కురువ గోవిందమ్మ 256 మెజారిటీ, ఖమ్మంపాడు గ్రామ సర్పంచ్ గా మునెప్ప 323 మెజార్టీతో, మాల్ దొడ్డి గ్రామ సర్పంచ్ గా పరమేష్, పార్చర్ల గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ సురేందర్ రెడ్డి 847 అత్యధిక మెజారిటీతో గణవిజయం సాధించారు. దోర్నాల గ్రామం సర్పం చుగా జయమ్మ శేఖర్ రెడ్డి 68 మెజార్టీతో, ఓబులోని పల్లి గ్రామ సర్పంచ్ గా శంకరమ్మ 49 మెజార్టీతో, మార్లబీడు గ్రామ సర్పంచ్ గా ఆనందం 400 మెజార్టీతో, గార్లపాడు గ్రామసర్పంచ్‌గా శివరాజ్ 216 మెజారిటీతో చిన్నచిం తరేవుల గ్రామసర్పంచ్‌గా రాజేశయ్య 662 మెజార్టీతో, గూడెం దొడ్డి గ్రామ సర్పంచ్ గా పద్మ నర్సింలు 300 మెజారిటీతో, ఏమునెనిపల్లి గ్రామ సర్పంచ్ గా జయమ్మ 63 మెజార్టీతో, భీంపురం గ్రామ సర్పంచ్ గా రఘు 188 మెజారిటీతో, మన్నాపురం గ్రామ సర్పంచ్‌గా మమత యువరాజ్ 278 మెజారిటీతో, గెలుపొందారు మిగతా కొన్ని గ్రామాలు విడుదల కానున్నాయి.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్,
కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి,
కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్,
కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757